# మన ప్రజాప్రతినిధి

దినపత్రిక

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి: 2 సంచిక: 90 గురువారం, జనవరి 23-2025, పేజీలు - 4 వేల:2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH


## జిల్లా పోలీస్ క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్




మనప్రజాప్రతినిధి//కొత్తగూడెం జిల్లా:భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ కార్యాలయం జిల్లా పోలీస్ అధికారుల సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2025 సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు అధికారులు సిబ్బంది సమస్యలనుపరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తామన్నారు.వారి సంక్షేమానికి అవసరమైన చర్యలుతీసుకుంటామన్నారు.ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యానారాయణ, కార్యాలయ ఏవో మంజ్య నాయక్, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, హెూమ్గార్డ్స్ ఆర్ఐ నరసింహారావు,పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షుడుశ్రీనివాసరావు,ఉపధ్యాక్షుడు ఏశోబు,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.వెంకటేశ్వర్లు, జానీమియా తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరించిన పోలీస్ కమిషనర్




మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా:పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మంపోలీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ముద్రించిన 2025 సంవత్సర క్యాలెండర్‌ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ బుధవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ . పోలీసు సిబ్బంది సమస్యలు పరిష్కరించేందుకు తన వంతుగా కృషి చేస్తామన్నారు. వారి సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు.కార్యక్రమంలో పోలీస్ అసోసియోషన్ అధ్యక్షుడు శ్రీనివాస్, ఉపధ్యాక్షుడు ఏశోబు,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం. వెంకటేశ్వర్లు, జానీమియా, మోహన్ రావు, పంతులు పాల్గొన్నారు.

## బైరి నవీన్ గౌడ్ జన్మదినవేడుకలు ఘనంగా



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ కాప్రా: ఉప్పల్ నియోజకవర్గ కాప్రా డివిజన్ బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు, బిఎల్ఆర్ చారిటబుల్ ట్రస్టు ప్రతినిధి బైరి నవీన్ గౌడ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని కాప్రా డివిజన్ మల్లారెడ్డి గార్డెన్ లో జరిగిన వేడుకల్లో పాల్గొన్న ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి.నిరంతరం ప్రజా సేవలో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మాజీ కార్పొరేటర్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రామాలలో మొదలైన గ్రామసభలు

మనప్రజాప్రతినిధి// హాలియా: నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో గ్రామపంచాయతీలలో ఈనెల 19 నుండి 26 వరకు కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన నాలుగు పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకుపోవాలని సంకల్పంతో ప్రతి గ్రామంలో మండల అధికారి మరియు గ్రామ కార్యదర్శి మరియు వివిధ అధికారులతో ప్రతి గ్రామంలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది ఇక ఈ కార్యక్రమంలో ప్రజల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు కార్డు లేని వారికి రేషన్ కార్డు జారీ చేయడం ఇల్లు లేని వారికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయటం భూమిలేని ప్రతి రైతు కుటుంబానికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద 12 వేల రూపాయలు ప్రతి కుటుంబానికి ఇవ్వాలని ఈ స్కీం ప్రవేశ పెట్టడం జరిగింది అంతేకాక రైతు భరోసా కార్యక్రమాన్ని 5000 నుండి 6000 వరకు పెంచింది ఎలాంటి కట్ ఆఫ్ లేకుండా ఎంత భూమి ఉన్న రైతు కైన భరోసా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలుస్తుంది గ్రామసభల్లో ప్రజలు విస్తృతంగా పాల్గొని తమ పథకాలనుఅందిపుచ్చుకోవాలని ఉద్దేశంతో భారీ ఎత్తున తమ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన అన్ని పథకాలకు అప్లికేషన్ రూపంలో అధికారులకు ఇవ్వడం జరిగింది వివిధ గ్రామాల్లో గ్రామ సభల్లో ప్రజలు విస్తృతంగా పాల్గొన్న



## యూజీసీజి మార్గదర్శకాలను వెనక్కి తీసుకోవాలి

**-విశ్వవిద్యాలయాలను విధ్వంసం చేసే యూజీసీ మార్గదర్శకాలను వెనక్కి తీసుకోవాలి**

**-ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్‌లి**



మనప్రజాప్రతినిధి//మెడ్చల్:విశ్వవిద్యాలయాల్లో సంస్కర ణల పేరుతో "యూజీసీ" రూపొందించిన ముసాయిదా అమల్లోకి వస్తే విశ్వవిద్యాలయాలు కేంద్ర ప్రభుత్వం గుప్పిట్లోకి వెళ తాయని రాష్ట్రాల యొక్క హక్కులను హరించడానికే కేంద్రం ప్రభుత్వం ఈ ముసాయిదా తీసుకవచ్చిందని దీన్ని వెనక్కీ తీసుకోవాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ డిమాండ్ ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ. యుజిసి గైడ్ లైన్స్ పై ఇప్పటికే కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాలు ఈ ముసాయిదాను వ్యతిరేకిస్తూ నిర్ణయం తీసుకున్నాయి. తెలంగాణ ప్రభుత్వం కూడా వెంటనే యూజీసి నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూన్నట్లు ప్రకటించాలని డిమాండ్ చేశారు.యూజీసీ ప్రతిపాదించిన ముసాయిదా అమల్లోకి వస్తే వర్సిటీల్లో ధ్వంసం అయితాయని అన్నారు.దీని వలన ముఖ్యంగా విసి ల నియామకాల్లో రాష్ట్రాలకు ఎలాంటి అధికారం ఉండదు. ప్రస్తుత విధానం ప్రకారం, వీసీల నియామకాలకు తొలుత ప్రభుత్వం నుంచి ఒకరు, యూనివర్సిటీ నుంచి ఒకరు, యూజీసీ నుంచి మరో కరు సభ్యులుగా సెర్చ్ కమిటీలు ఏర్పాటు చేస్తారు. సెర్చ్ కమిటీ జాబితాను ప్రభుత్వానికి పంపిస్తుంది. వాటిని పరిశీలించిన తర్వాత ప్రభుత్వం గవర్నర్ ఆమోదానికి పంపిస్తుంది. గవర్నర్ ఆమోదం తర్వాత వీసీని నియమిస్తూ నోటిఫికే షన్ జారీ చేస్తారు. కానీ, తాజా ముసాయిదా ప్రకారం.. వీసీల నియా మకాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి పాత్ర ఉండదు. గవర్నర్ వీసీని ఎంపిక చేస్తారు. ఇక వీసీలుగా ఎవరిని నియమించాలనే విషయం లోకూడా యుజిసి మార్పులు చేయాలని నిర్ణయించింది. ఇప్పుడున్న పద్ధతి ప్రకారం, వీసీ పోస్టుకు అర్హత సాధిం చాలంటే కనీసం 10 ఏళ్ల పాటు ప్రొఫెసర్ గా పనిచేసిన అనుభవం ఉండాలి. కానీ, ముసాయిదాలో దీన్ని తొలగించారు. వీసీ కోసం పారిశ్రామికవేత్తలతో పాటు,వివిధ నైపుణ్యం మేధావులు, పరిశోధనా ప్రతినిధులు, పాలనా అనుభవం ఉన్న వారు అర్హులని పేర్కొన్నారు. అంటే వర్సిటీల్లో పనిచేయనివారు, ప్రొఫెసర్లు కానివారు ఎవరైనా వీసీలుగా ఎంపికయ్యే అవకాశం ఉంది ఇది వాళ్లకు అనుకూలమైన వ్యక్తులను వి సీ లాగా నియమించే కుట్ర ఉందని అన్నారు.దీనితో పాటు ఆసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్ల నియామకాల్లో మార్పులు. ప్రస్తుతం ఈ పోస్టులకు అర్హత సాధించాలంటే ఒకే సబ్జెక్టులో పీజీ, పీహెచ్డీ చేసి ఉండాలి. తాజా ముసాయిదా ప్రకారం.. గ్రాడ్యుయేష న్, పీజీల్లో ఏ సబ్జెక్టు చదివినా, పీహెచ్ డీ చేసిన సబ్జెక్టుతోసంబంధం లేకుండా ప్రొఫెసర్ పోస్టులకు అర్హత సాదించే అవకాశం ఉంది. ఇప్పటికే వాళ్లకు అనుకూలమైన వ్యక్తులతో ప్రొఫెసర్ పోస్టులు భర్తీ చేస్తున్నారని అన్నారు.అదేవిధంగా సిలబస్ మార్పులు కూడా జరుగుతాయని అన్నారు.యూజీసీ ముసాయిదా ద్వార వర్సిటీలను తమ ఆధీనంలోకి తీసుకొనే దిశగా కేంద్ర ప్రభుత్వం కుట్ర దాగి ఉందని అన్నారు. ఈ గైడ్ లైన్స్ వెనక్కి తీసుకోనే వరకు ఎస్ ఎఫ్ ఐ పోరాటం చేస్తుందని అన్నారు. ఈ పొరటంలో విద్యార్థులు,ప్రొఫెసర్ లు,భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు.

## ముఖ్యమంత్రి దృష్టికి ఔట్సోర్సింగ్ సమస్య




మనప్రజాప్రతినిధి//నాంపల్లి:తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశం తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి ఆధ్వర్యంలో సీసీఎల్ఏ నాంపల్లి కార్యాలయం లో నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యల పైన కూడా ప్రస్తావించడం జరిగింది మరీ ముఖ్యంగా ఉద్యోగ భద్రత, పే స్కేల్ చనిపోయిన కుటుంబాలకి ఎక్స్గ్రేషియో మరియు ఉద్యోగుల యొక్క పెండింగ్ జీతాల గురించి ప్రతి సంవత్సరం రావలసిన కంటిన్యూవేషన్ జీవోల గురించి మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరూ రేషన్ కార్డు మరియు ప్రజా పాలనలో అందించే ప్రతి సంక్షేమ పథకానికి ఔట్సోర్సింగ్ ఉద్యోగులు అందరు అర్హులేనని ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలన్నీ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ కోసం సంక్షేమంతో కూడిన కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది .ఈ కార్యక్రమంలో సిద్దిపేట్ జిల్లా ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు పొన్నమల్ల యాదగిరి ప్రధాన కార్యదర్శి పోతుల రాజమల్లు ,డివిజన్ కమిటీ సభ్యుడు కేశవరాజ్ ,సాయిబాబా రాష్ట్ర అవుట్సోర్సింగ్ జేఏసీ చైర్మన్ పుల్లగుర్ల రాజిరెడ్డి మిగతా వివిధ శాఖల నుంచి ఔట్సోర్సింగ్ ఉద్యోగులు హాజరైనారు.

## స్కూల్ అన్యువల్ డే కి మంత్రి సీతక్క



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ కీసరనాగారం:–ఆహ్వానించేవారు నాగారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పా శ్రీనివాసరెడ్డి,స్కూల్ ప్రిన్సిపల్ జంగారెడ్డిసెక్రటేరియట్లో మంత్రి సీతక్క చాంబర్లో నాగారం మున్సిపాలిటీ పరిధిలో జనవరి 31 మరియు ఫిబ్రవరి 1 తారీకు జరగబోయే సిరినిటీ స్కూల్ అన్యువల్ డే కార్యక్రమానికి మంత్రి సీతక్క ని ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్ప శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో సిరినిటీ స్కూల్ ప్రిన్సిపల్ జంగారెడ్డి ఆహ్వానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుబ్బారావు సార్,రాజి రెడ్డి,తిరుపతి పాల్గొన్నారు.

## సిసి రోడ్లు ప్రారంభం



మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జవహర్ నగర్:–జవహర్ నగర్ సంతోష్ నగర్ లో 15 లక్షల సాధారణ నిధులతో సిసి రోడ్లు ప్రారంభం –మేయర్ శాంతి టిప్యూటీ మేయర్ శ్రీనివాస్ కమిషనర్ డాకు నాయక్ జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 8వ డివిజన్ డిప్యూటీ మేయర్ శ్రీనివాస్ గుప్త ఆహ్వానం మేరకు మేయర్ శాంతి కోటేష్ గౌడ్ కమిషనర్ డాకు నాయక్ విచ్చేసి సీసీ రోడ్డు మరియు కల్వర్టు ను కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు .ఈ కార్యక్రమానికి బస్తీ నాయకులు రమణప్ప,మూర్తి, నరసింహ గౌడ్, మరియు భారతి శశికళ, హారిక ,పద్మ ,సునంద కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న మేయిర్, డిప్యూటీ మేయర్ నాయకులకు శాలువాలతో సన్మానం చేసి ప్రత్యేక ధన్యవాదములు తెలియచేసిన కాలనీ వాసులు..

## ప్రజాపాలన వార్డుసభలు




మనప్రజాప్రతినిధి//మేడ్చల్ జవహర్ నగర్:జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టినటువంటి ప్రజాపాలన వార్డు సభల కార్యక్రమమును పలు వార్డుల యందు వార్డు సభలు నిర్వహించి అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్లు మరియు రేషన్ కార్డుల జాబితాను చదివి వినిపించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో కమీషనర్ డి. డాకు నాయక్, మేనేజర్ నగేష్ బాబు, ఆర్ ఓ వెంకటేష్ , కార్పొరేటర్లు, జూనియర్ అసిస్టెంట్ కృష్ణారెడ్డి ,వార్డు అధికారులు, పాల్గొన్నారు.

# రితిన్స్ అకాడమీ




మనప్రజాప్రతినిధి//జహీరాబాద్:జహీరాబాద్ నియోజకవర్గ నిరుద్యోగులకు శుభవార్త వచ్చే నెల ఫిబ్రవరి 9వ తేది నుండి మన రితిన్స్ అకాడమీ కోచింగ్ సెంటర్ లో డీఎస్సీ కోచింగ్ హైదారాబాద్ ఫ్యాకల్టీ వారిచే ప్రారంభం అవుతుంది అని డైరక్టర్ ప్రకాష్ తెలియచేశారు రిజిస్ట్రేషన్ ఫిబ్రవరి 5వ తేది వరకు చేసుకున్నా వారికే కోచింగ్ ఇవ్వబడును కాబట్టి ఎవరైతే మీకలనుసాకారంచేసుకోవాలనిఅనుకుంటున్నారో మీరందరు మా రితిన్స్ అకాడమీ కోచింగ్ సెంటర్ కి వచ్చి కోచింగ్ తీసుకొని ప్రభుత్వ ఉపాధ్యాయులు గా ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనికోరుకుంటున్నాను.ఇంకెందుకు ఆలస్యం రిజిస్ట్రేషన్ కోసం మరియు ఇతర వివరాల కొరకు ఈ క్రింది నెంబర్ 8309922874,9502912165 కి ఫోన్ చేయగలరు.

# ప్రి-వే-బిన్ ఆపరేటర్
## పదోన్నతులు కల్పించాలి



సత్తుపల్లి//మన ప్రజాప్రతినిధి:సింగరేణి స్థానిక సత్తుపల్లి లో ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ ఆదేశాల మేరకు జే.వి.ఆర్ సి.హెచ్.పి డి.జి.ఎం సోమశేఖర్ గారికి ప్రి వే బిన్ లో విధులు నిర్వహించే ఉద్యోగులకు ప్రి వే బిన్ ఆపరేటర్ గా పదోన్నతి కల్పించాలని ఫిట్ సెక్రటరీ పోగుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.సింగరేణి సంస్థ యందు గత కొన్ని సంవత్సరాలుగా జే.వి.ఆర్ సి.హెచ్.పి లో ప్రి వే బిన్ ఆపరేటర్ గా పని చేయుచున్న వారికి కన్వేర్ ఆపరేటర్ గా డెసిగ్నేషన్ ఇవ్వడం జరిగింది. కానీ వారు పని చేయుచున్నది కంప్యూటర్ ను ఉపయోగించి వ్యాగన్ లోడింగ్ చేయు పనికి ప్రత్యేక శిక్షణ ఇప్పించాలని కోరారు. జే.వి.ఆర్ సి.హెచ్.పి లో ప్రి వే బిన్ ఆపరేటర్ గా విధులు నిర్వహించే ఉద్యోగులకు ప్రి- వే-బిన్ ఆపరేటర్ పోస్ట్ కి వీ.టి.సి, పంపించి శిక్షణ ఇప్పించి సి.ఓ.పి గా కాకుండా ప్రి-వే-బిన్ ఆపరేటర్ గా పరిగణించి వీరికి ఇచ్చిన సి.ఓ.పి కి బదులుగా ప్రి-వే- బిన్ ఆపరేటర్ డెసిగ్నేషన్ గా పదోన్నతి కల్పించాలని కోరారు. డీ.జీ.ఎం సానుకూలంగా స్పందించి పై అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు పి.శ్రీనివాసరావు , పి.షణ్ముఖరావు,వినయ్ కుమార్ సంతోష్ కుమార్ , నాగేందర్ ఈశ్వర్ నగేష్ ఇతర నాయకులు ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ కమిటీ ఎన్నిక

మనప్రజాప్రతినిధి//నేరేడుచర్ల: ముకుందపురం గ్రామ ఎం ఆర్ పి ఎస్ కమిటీ ఎన్నిక నిర్వహించడం జరిగింది ఇటీ కార్యక్రమానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కమిటీ నాయకులు ఇంజమూరి మల్లయ్య మాదిగ ఎం ఎస్ పి జిల్లా నాయకులు ఎడవల్లి చంద్రయ్య మాదిగ ఎం ఆర్ పి ఎస్ మండల అధ్యక్షులు యడవల్లి అరుణ్ మాదిగ ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షుడు ఇంజామూరి పున్నయ్య మాదిగ మండల కార్యదర్శి పల్లె సల్మాన్ రాజు మాదిగ ఉపాధ్యక్షులు ఇంజమూరి వెంకన్న మాదిగ పాల్గొనగ ఈ కార్యక్రమంలో గ్రామ మాదిగలు పాల్గొన్నారు. గ్రామ కమిటీ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు పల్లె విజయ్ మాదిగ వేణు సత్యం భాస్కర్ శోభన్ బాబు గోపి శివ పవన్ సంబయ్య బిక్షం గురుమూర్తి శేఖర్ నరేష్ సందీప్ అంజి పాల్గొన్నారు



# ప్రజాపాలన వార్డు సభలో
# బైరినాగమణి




మనప్రజాప్రతినిధి//సిద్దిపేట:రోజున, స్థానిక శరబేశ్వరాలయంలో వార్డు సభ నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో స్థానిక 17వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బైరి నాగమణి గారు మరియు మున్సిపల్ వార్డు అధికారులు మరియు వార్డు ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు. వార్డు సభలో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బైరి నాగమణి గారు మాట్లాడుతూ ఇప్పటివరకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు అర్హులను ప్రభుత్వం మంజూరు చేసిందని, ఇంకా ఎవరైనా అర్హులు తమ పేర్లు జాబితాలో రానివారు ఎలాంటి ఆందోళన చెందకుండా మళ్ళీ ఇప్పుడు దరఖాస్తు చేసుకోవాలని దాన్ని రానున్న రోజుల్లో పరిశీలించి నిజమైన అర్హులకు ప్రభుత్వం మంజూరు చేస్తుందని అన్నారు. అంతేకాక ఇందిరమ్మ ఇండ్లకోసం కూడా అదేరకమైన విధానం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమ్మిటి సభ్యులు, మరియు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దుబ్బాక ఎమ్మెల్యేకు సవాల్
# తరిమికొడతాం

**-రెండుసార్లు ఎంపీ గా, ఇప్పుడు ఎమ్మెల్యేగా కొత్త ప్రభాకర్ రెడ్డి దుబ్బాకకు ఏం చేశారు**
**-గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలలో పాల్గొని ఇప్పుడు ప్రోటోకాల్ గురించి మాట్లాడడం సిగ్గుచేటు.**
**-దుబ్బాక అభివృద్ధి కోసం కృషి చేస్తున్న నాయకుడు చెరుకు శీనివాస్ రెడ్డి**
**-చెరుకు శ్రీనివాస్ రెడ్డిని, దుబ్బాక అభివృద్ధిని అడ్డుకుంటే తరిమికొడతాం**
**-దుబ్బాక బ్లాక్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్.**
**-మండలమహిళా అధ్యక్షురాలు కూతురి సుమలతసీనియర్ నాయకులు భూంపల్లి భీం రావు.**

మనప్రజాప్రతినిధి//అక్బర్ పేట భూంపల్లి:అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, మహిళా అధ్యక్షురాలు కూతురి సుమలత, సీనియర్ నాయకులు భూంపల్లి భీంరావు మాట్లాడుతూ కొత్త ప్రభాకర్ రెడ్డి దుబ్బాక నియోజకవర్గం ప్రజలు రెండుసార్లు ఎంపీగా, ఇప్పుడు ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలిపిస్తే దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధికి ఏం చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజా తీర్పును గౌరవిస్తూ దుబ్బాక ప్రాంత అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతూ, దుబ్బాక ప్రాంత అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న నాయకుడు చెరుకు శ్రీనివాస్ రెడ్డి ని తెలిపారు. గత పది సంవత్సరాలు మీరు అధికారంలో ఉండగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రభుత్వ కార్యక్రమాలలో అధికారికంగా పాల్గొని ఇప్పుడు మీరు ప్రోటోకాల్ గురించి విమర్శలు చేయడం సిగ్గుచేటని తెలిపారు. వాటికి సంబంధించిన ఆధారాలు మా దగ్గర ఉన్నాయి రండి బహిరంగ చర్చ చేద్దాం దీనికి మీరు సిద్ధమా అని డిమాండ్ చేశారు. దుబ్బాక అభివృద్ధిని, చెరుకు శ్రీనివాస్ రెడ్డి ని అడ్డుకోవాలని చూస్తే తరిమి కొడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో




తాజా మాజీ ఎంపీటీసీ అబ్బుల ఉమారాణి బాల గౌడ్, తాజా మాజీ సర్పంచ్ పోతారం అనసూయ ప్రతాప్, మండల ఉపాధ్యక్షులు ముత్తంగి భూమయ్య, మండల ప్రధాన కార్యదర్శి చాట్లపల్లి బాల గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు కమటం మల్లేశం, సేవాదళ్ అధ్యక్షులు పాతూరి భూపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పుద్ధోజి ప్రభాకర్ చారి, కడవెరుగు రమేష్, ఎల్లన్నగారి సురేందర్ రెడ్డి, కూతురి చందు, ఉద్ధమారి సతీష్, పల్లె సుధాకర్, బోరెడ్డి హనుమంత రెడ్డి, ఉద్ధమారి నవీన్, పోతారం నవీన్, జీడిపల్లి రమేష్, బి యాదగిరి, తిప్పనబోయిన విజయ, తిప్పనబోయిన యాదయ్య పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# మైనర్లు వాహనం నడిపితే
# తల్లిదండ్రులకు శిక్ష




మనప్రజాప్రతినిధి//రాజన్నసిరిసిల్ల:జాతీయ రోడ్డుభద్రత మాసోత్సవం సడక్ సురక్షా అభియాన్-జాగ్రత్త, ను పురస్కరించుకొని బుధవారం ఉదయం రాజన్నసిరిసిల్లాజిల్లా ఎల్లారెడ్డిపేట మండలము రాచర్ల బొప్పాపూర్ గ్రామములో జ్ఞనదీప్ హైస్కూల్ నందు పదనాలుగు వందల ఏనబై మంది విద్యార్తి పిల్లలతో ట్రాఫిక్ నియమాలు ప్రమాదాల గురించి అవగాహన కార్యక్రమము నిర్వహించారు ఇందులో రాజన్న సిరిసిల్లా జిల్లా రవాణాశాఖ సిబ్బంది జిల్లా రవాణా శాఖా అధికారి వి లక్ష్మన్ మాట్లాడుతూ విద్యార్థులు ఆడే ప్రతీఆటలో నియమనిబంధనలు ఉన్నట్టే డ్రైవింగ్ చేసేప్పుడు కూడా చాలా నిబంధనలు ఉంటాయి అన్నారు. ,ఈ కార్యక్రమానికి తెలంగాణ ఇనిస్టుట్ అఫ్ డ్రైవింగ్ ఎడ్యుకేషన్ స్కిల్స్ టిఐడిఇస్ రాజన్న సిరిసిల్లా ప్రిన్సిపల్ దొరయ్ మురుగన్ పాలుగొని పిల్లకు డ్రైవింగ్ ఎవరు చేయాలి ఎలా చేయాలి నియమాలు శిక్ష ల గురించి తెలిపారు పిల్లలు పద్దెనిమిది సంవత్సరాలు నిండిన పిదప ట్రైనింగ్ ఇనిస్ట్యూట్ నందు ట్రైనింగ్ తీసుకోని లైసెన్స్ తీసుకోని డ్రైవింగ్ చేయాలని సూచించారు మోటారు వాహనాల తనిఖీ అధికారి వంశీదర్ మాట్లాడుతూ ,పాఠశాల వాహనాల డ్రైవర్లకు బస్సు నడిపే సమయములో తప్పకుండ సహాయక వ్యక్తి ఆధ్వర్యములో బస్సు నడపాలని తాగి డ్రైవింగ్ చేయొద్దని మొబైల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాన్ని నడుపొద్దని తెలిపారు,విద్యార్థులతో మాట్లాడుతూ మీరు డ్రైవింగ్ చేస్తే మీ తల్లిదండ్రులకు శిక్ష పడుతుందని మీకు పద్దెనిమిది సంవత్సరాలు నిండిన తరువాతనే డ్రైవింగ్ నేర్చుకోవాలని తెలిపారు చదువుకునే సమయం చదువుకోసం మిగతా స్కిల్స్ మీద శ్రద్ధ వహించాలన్నారు. అనంతరం పిల్లలందరికి పళ్లు పంపిణి చేశారు ఆరువందల మంది విద్యార్థులతో పట్టణములో గొల్లపల్లి బస్టాప్ వరకు స్కౌట్ విద్యార్థులతో భారీ ప్రమాదాలు నివారించాలని అవగాహన ర్యాలీ నిర్వహించారు, అనంతరం విద్యార్థులతో సహాయక మోటారు వాహన తనిఖీ అధికారి పృథ్వీరాజ్ వర్మ వాహనములు నడపమని దైవసాక్షిగా ప్రతిజ్ఞ చేపించారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ సిబ్బందికి కృత్షతలు తెలిపారు.

# బీఆర్ఎస్ కుటుంబానికి అండగా ఉంటాం





మనప్రజాప్రతినిధి//నిడమనూరు:నిడమనూరు మండలం, తుమ్మడం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త చిత్రం నాగేష్ ఇటీవల గుండెపోటుతో మరణించడం వలన వారి నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన నాగార్జునసాగర్ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తాటి సత్యపాల్, కూరాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య, జాటావత్ రవి నాయక్, మాజీ ఎంపీపీ బొల్లం జయమ్మ,బొల్లం రవి, మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ నల్గొండ సుధాకర్,మాజీ ఎంపీటీసీ పేదమాము యాదయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు రావుల గోవింద్,బొల్లం సైదులు, బిక్య నాయక్,అర్వ అశోక్,మాచర్ల దాసు,పైసా సుధాకర్ రెడ్డి,సామ కొటయ్య, మెండే సైదులు యాదవ్,ఆంజనేయులు, లింగస్వామి,నూనె ఉపేందర్, ఆదిమల్ల భాస్కర్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఆత్మీయ పథకం అందరికీ ఇవ్వాలి



సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి:ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం భూమిలేని ప్రతి కూలీ కుటుంబానికి అందే విధంగా చర్యలు చేపట్టాలని సిపిఐ ఆధ్వర్యంలో సత్తుపల్లి తాహసిల్దార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. సత్తుపల్లి మండలం రామానగరంలో జరిగిన ప్రజా పాలన గ్రామసభలో పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ మాట్లాడుతూ భూమిలేని పేదలందరికీ ఇవ్వాలని, ఉపాధి హామీ పథకానికి దీనికి ఎలాంటి సంబంధం లేకుండా చూడాలని ఉపాధి హామీ పథకంతో సంబంధం పెట్టడం వల్ల వందల మంది కూలీలు నష్టపోతున్నారని గ్రామసభలో పాల్గొన్న ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా గ్రామ సభలో కూలీలందరికీ ఈ పథకం ఇవ్వాలని తీర్మానం చేయించడం జరిగింది. అదేవిధంగా అర్హులైన పేదలందరికీ ఇల్లు, ఇళ్ల స్థలాలు ,రేషన్ కార్డులు పెన్షన్లు ,మహాలక్ష్మి పథకం అందే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు .ఈ కార్యక్రమంలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి జగన్ ,రమేష్, లక్ష్మికాంతమ్మ, పద్మ, కొండ రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ ప్రారంభం




**-నర్సక్కపేట గ్రామంలో వాటర్ ప్లాంట్, సీసీ రోడ్డు ప్రారంభం**
**-కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ నిధులను మంజూరు చేశారు**

మనప్రజాప్రతినిధి/ మానకొండూర్:నర్సక్క పేట గ్రామంలో భారతీయ జనతా పార్టీ బూత్ అధ్యక్షులు సుధారెడ్డి ఆధ్వర్యంలో వాటర్ ప్లాంట్ ప్రారంభం చేశారు. నర్సక్కపేట గ్రామానికి వాటర్ ప్లాంట్ ను కరీంనగర్ పార్లమెంటు సభ్యులు,కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ను కోరగానే వాటర్ ప్లాంట్ ను, ఈజీఎస్ 5 లక్షల సిసి రోడ్ నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు అని సుధీర్ రెడ్డి తెలియజేశారు. నర్సక్కపేట గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో బిజెపి నాయకులు మధుకర్ రామ్ రెడ్డి, తిరుపతిరెడ్డి,రాజిరెడ్డి, తిరుపతిరెడ్డి, మల్లారెడ్డి, గ్రామ మాజీ సర్పంచులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# లంకపల్లి గ్రామంలో మధ్యలోనే వెళ్లిపోయిన అధికారులు



పెనుబల్లి//మనప్రజాప్రతినిధి:ఖమ్మం జిల్లా పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామసభలో అధికారులకు గ్రామస్తులకు మధ్య ఘర్షణ, గ్రామసభ మధ్యలో బయటవెళ్లిపోయారు అధికారులు,గ్రామసభ నాలుగు పథకాలకు సబందించి దరఖాస్తులు పెట్టుకోవడం కోసం తెలంగాణ గవర్నమెంట్ అన్ని గ్రామాల్లో గ్రామసభలు ఏర్పాటు చేయడం జరిగింది .అదే ప్రకారం బుధవారం రోజు లంకపల్లి గ్రామంలో గ్రామసభ ఏర్పాటు చేయగా గ్రామస్థులు రేషన్ కార్డులు మరియు ఇళ్ళ కొరకు దరఖాస్తులు చేస్తున్న సమయంలో గ్రామసభ అధికారి లంకపల్లి గ్రామ సెక్రటరీ మా దగ్గర ఆల్ రెడీ ఎంపిక చేసిన లిస్ట్ ఉందని ఎంపికైన వారి పేర్లు ప్రకటిస్తున్నామని పేర్లు చదివుతుండగా వాటిలో ఉన్న తొమ్మిది పేర్లు మాజీ బి ఆర్ ఎస్ నాయకులు ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇరిగేషన్ చైర్మన్ కుటుంబ సభ్యులవే ఉండటం వాటిలో ఆయన తల్లి సరోజినీ ,తమ్ముడు మువ్వా అశోక్ ఆయన భార్య పేరు సహా మొత్తం తొమ్మిది పేర్లు వరుసగా ఉండటంతో ఘర్షణ వాతావరణం ఏర్పడింది .మొన్నటివరకు బి ఆర్ ఎస్ పార్టీ లో ఉండి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ లోకి వచ్చిన వారికి పదవులు ఇవ్వడమే కాక ఇప్పుడు నాలుగు పథకాలు కూడా వాళ్ళకే ఇస్తారా అని ఘర్షణకి దిగారు గ్రామ ప్రజలు తమకి జరిగిన అన్యాయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి మీకు న్యాయం జరిగేలా చేస్తానని గ్రామ ఉప సర్పంచ్ మామిళ్ళ సత్యనారాయణ హామీ ఇవ్వడంతో ఘర్షణ సద్దుమణిగింది.

# శ్రీ చన్న బసవేశ్వర ఆలయానికి విరాళం

మనప్రజాప్రతినిధి//నాగల్ గిద్ద: మావి నల్లి నూతనంగా నిర్మిస్తున్న శ్రీ చెన్నబసవేశ్వర ఆలయనీకి శ్రీదేవి ప్రకాష్ షెట్కార్ వారీ స్వగృహాలో శ్రీ చెన్న బసవేశ్వర ఆలయ అభివృద్ధికి 1,10000 ఒక లక్ష పది వెలు రూపాలు విరాళం అందచేశారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సుభాష్ స్వామి, మాజీ సర్పంచ్ మనోహర్ పాటిల్,గణపతి,జగప్ప తదితరులు పాల్గొన్నారు



## రంగశాయిరెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించిన
# మాజీ ఎమ్మెల్యేలు



మనప్రజాప్రతినిధి//నిడమనూరు: -కాంగ్రెస్ నాయకులు యడవెల్లి రంగశాయి రెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యేలు నోముల భగత్ కుమార్, నల్లమోతు భాస్కర్ రావు, రాష్ట్ర నాయకులు యడవెల్లి విజేందర్ రెడ్డి నిడమనూరు మండలం, తుమ్మడం గ్రామం కాంగ్రెస్ నాయకులు మాజీ (ఎంపీపీ) యడవెల్లి రంగశాయి రెడ్డి అనారోగ్యం కారణంగా మరణించడం వలన వారి నివాసానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి, నివాళులర్పించిన మాజీ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్ నల్లమోతు భాస్కరరావు,రాష్ట్ర నాయకులు యడవెల్లి విజేందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తాటి సత్యపాల్, కూరాకుల వెంకటేశ్వర్లు, పిడిగం నాగయ్య, జాటావత్ రవి నాయక్, మాజీఎంపీపీబొల్లంజయమ్మ,బొల్లం రవి, మాజీ మునిసిపల్ వైస్ చైర్మన్ నల్గొండ సుధాకర్,మాజీ ఎంపీటీసీ పేదమాము యాదయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు రావుల గోవింద్,బొల్లం సైదులు, బిక్య నాయక్,అర్వ అశోక్,మాచర్ల దాసు,పైసా సుధాకర్ రెడ్డి,సామ కొటయ్య, మెండేసైదులుయాదవ్,ఆంజనేయులు, లింగస్వామి,నూనె ఉపేందర్, ఆదిమల్ల భాస్కర్ తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# యు ఎస్ ఎఫ్ ఐ జిల్లాఅధ్యక్షుడు జగన్



**-యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షులుగా వేల్పుల జగన్ నియామకం**
**-రాష్ట్ర అధ్యక్షుని చేతుల మీదుగా నియామక పత్రం అందజేత**

మనప్రజాప్రతినిధి//చేగుంట:భారత ఐక్య విద్యార్థి పెడరేషన్ యూఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుని తాడికొండ రవి సమక్షంలో మెదక్ జిల్లా యు ఎస్ ఎఫ్ ఐ అధ్యక్షుడిగా నియామకం పత్రం అందచేశారు, తాను మాట్లాడుతు యు ఎస్ ఎఫ్ ఐ విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల మెదక్ జిల్లాలో యు ఎస్ ఎఫ్ ఐ విద్యార్థి సంఘాన్ని బలోపేతం చేయడానికి కృషి చేస్తానని, విద్యార్థుల పక్షాన నిలబడి సమరశీల పోరాటాలు చదువుతూ పోరాడు చదువుకై పోరాడు అనే నినాదాలతో ముందుకు కదులుతామని అన్నారు,జిల్లా అధ్యక్షుడిగా నియమించిన యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీకి మెదక్ జిల్లా తరపున అభినందనలు తెలుపుతున్నని ఆయన అన్నారు

## గాలి శ్రీనివాస్ ను పరామర్శించిన
# పరంజ్యోతి




మనప్రజాప్రతినిది// చేగుంట:మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రం లో ఉన్న ఎస్ అర్ కె యజమాని గాలి శ్రీనివాస్ గత కొన్ని రోజుల క్రితం యాక్సిడెంట్ తీవ్ర గాయాలైన విషయం తెలుసుకొని నేడు అతని సగృహంలో పరామర్శించి, అతని యోగ క్షేమాలు, ప్రస్తుత పరిస్థితి విషయాలు అడిగి తెలుసుకున్న చేగుంట కాంగ్రెస్ నాయకులు, ప్రముఖ సంఘ సేవకులు అయిత పరంజ్యోతి,

# ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇండ్లు



నేరేడుచర్ల//మనప్రజా ప్రతినిధి:–గ్రామసభల నిర్వహణను ఆహ్వానిస్తున్నాం సిపిఐ ధనుంజయ నాయుడుతెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న గ్రామసభల నిర్వహణను ఆహ్వానిస్తున్నామని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సిపిఐ రాష్ట్ర నాయకులు ధూళిపాళ ధనుంజయ నాయుడు అన్నారు. నేరేడుచర్ల మున్సిపల్ కేంద్రంలో జరిగిన ప్రజా పాలన సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇండ్లు ఇప్పించే కార్యక్రమంలో భాగంగా వార్డు నుంచి మొదలుకొని గ్రామం నుంచి రాష్ట్రస్థాయి వరకు గ్రామ సభలు నిర్వహించి అర్హులైన లబ్ధిదారులు ఎంపిక చేసే ప్రక్రియ ఎంతో ఉన్నతమైనది అని, గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న పార్టీ ఒక్క రేషన్ కార్డు కూడా ఇచ్చిన పాపాన పోలేదని ఒక్క ఇల్లు ఇచ్చిన పాపాన పోలేదని, కానీ ఈ ప్రభుత్వం ప్రజల ముంగిటకు వచ్చి ఎవరెవరు లబ్ధిదారులో వచ్చి పరిశీలన చేస్తున్నారని, అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించేందుకు స్థానిక కాంగ్రెస్ నాయకత్వం కూడా కృషి చేయడం అభినందనీయమని, ఆయన ప్రశంసించారు. ఫిబ్రవరి నెల నుండి కొత్త రేషన్ కార్డు లబ్ధిదారులతో సహా అందరికీ ఆరు కేజీల సన్నబియ్యం అందించేందుకు ప్రభుత్వ కృషి చేస్తున్నదని తెలంగాణ రాష్ట్ర దేశంలో ఆదర్శంగా ఉండాలని ఆయన కోరారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో, జాబు కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి 12000 రూపాయలు ఆర్థిక సహాయం అందించాలని మహిళలకు 2500 పథకం అమలు చేయాలని ప్రతినెల పేదలకు ఇచ్చే పెన్షన్ ఒకటో తేదీ నుంచి 5వ తేదీ వరకు అందించాలని ఆయన ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు ఆయన వెంట మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన సింహాద్రి పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాసరెడ్డి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు చిలక రాజు శ్రీను పాలకవీడు మండల సిపిఐ కార్యదర్శి ముల్ల జానయ్య మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మి, మఠంపల్లి మండల సిపిఐ కార్యదర్శి అమరారపు పున్నయ్య ఏ ఐ టు యుసి మండల అధ్యక్షుడు ఊదర వెంకన్న ఏఐఎస్ఎఫ్ నాయకుడు కొమ్రరాజు వెంకట్ ఉన్నారు

# రోడ్డు ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు

**-మన జాగ్రత్తతో పాటు ఎదుటివారి అజాగ్రత్తను అంచనావేయాలి సత్తుపల్లి ఏఎంవిఐ దినేష్ నవభారతిలో విద్యార్థులకు అవగాహన సదస్సు**




సత్తుపల్లి//మనప్రజాప్రతినిధి:వాహనం నడిపేవారు తమ జాగ్రత్తతో పాటు ఎదుటివారి అజాగ్రత్తను అంచనా వేయాలని సత్తుపల్లి సహాయ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ దినేష్ అన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా జనవరి 1 నుంచి 31 వరకు రవాణా శాఖ ఆధ్వర్యంలో "జాతీయ రోడ్డు భద్రత అవగాహన మాసోత్సవాలు" జరుగుతున్నాయి. ఈ సందర్భాన్ని పరిష్కరించుకుని :బుధవారం స్థానిక నవభారత్ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సహాయ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ దినేష్ మాట్లాడుతూ విద్యార్థులు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరగడానికి కారణాలను , పరిష్కార మార్గాలను వివరించారు రోడ్డుపై వచ్చే, పోయే వాహనాలను సరిగా గమనించకపోవడం, హెల్మెట్ లేకుండా, సెల్ఫోన్లో మాట్లాడుతూ, పరధ్యాసలో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు సిగ్నల్స్ పట్ల అవగాహన లేకపోవడం, , వాహనాలు కండిషన్ లో లేకపోవడం, మద్యం సేవించి, వేగంగా వాహనాలు నడపడం తదితర కారణాలచే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని వివరించారు విద్యార్థులచే రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ.రోడ్డు భద్రత విషయంలో బాధ్యతగల పౌరునిగా ట్రాఫిక్ పోలీసులకు, మోటర్ వెహికల్ అధికారులకు సహకరిస్తానని, ప్రమాదాలకు పాల్పడకుండా వాహనాలు నడుపుతానని,మితిమీరిన వేగంతో, అవగాహన రాహిత్యంతో, అతివేగంగా, జాగ్రత్తగా వాహనం నడపనని విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో సహాయ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ దినేష్ , విశ్వశాంతి స్కూల్ ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు, కళాశాల లెక్చరర్ నరసింహారావు, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్థిక సాహాయం మాజీ సర్పంచ్ మంచికట్ల శ్రీనివాస్

మనప్రజాప్రతినిధి//చేగుంట:మెదక్ జిల్లా చేగుంట పట్టణ కేంద్రం లో ఎరుకల శ్రీనివాస్ కుమారుడు ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పర్మశించిన చేగుంట మండల ఫోరమ్ సర్పంచ్ అధ్యక్షులు,. అనంతరం వారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎర్ర యాదగిరి, సోమా వెంకట్, పూర్ర ఆగమయ్యా, సిద్ధి రామ్ రెడ్డి, దశరథ, జనరల్ సింగ్,తదితరులు పాల్గొన్నారు.



# నేరేడుచర్లలో ఆర్టీవో కార్యాలయం ఏర్పాటు చేయాలి

**-నేరేడుచర్లలో ఆర్టీవో కార్యాలయం ఏర్పాటు చేయాలి**

**-మాజీ సర్పంచ్ సుంకర క్రాంతికుమార్**

నేరేడుచర్ల//మనప్రజా ప్రతినిధి:మున్సిపల్ కేంద్రమైన నేరేడుచర్ల పట్టణంలో ఆర్టీవో ఆఫీసు ఏర్పాటు చేయాలని మాజీ సర్పంచ్, సామాజిక కార్యకర్త సుంకర క్రాంతి కుమార్ కోరారు. బుధవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సూర్యాపేట కేంద్రంగా ఉన్న ఆర్టీవో కార్యాలయం నేరేడుచర్ల మండలం తో పాటు పాలక వీడు, గరిడేపల్లి చుట్టుపక్క మండలాలకు సుదూర ప్రాంతంలో ఉండి వాహనదారులకు, ప్రజలకు తీవ్ర అసౌకర్యంగా ఉన్నందున నేరేడుచర్ల మున్సిపల్ కేంద్రంగా ఆర్టీవో కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తే వేలాదిమంది ప్రజలకు అనుకూలంగా ఉంటుందన్నారు.
మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆర్టీవో కార్యాలయం ఏర్పాటుకు సహకరించాలని కోరారు.



# అర్హులందరికి పథకాలు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా:జాబితాలో పేర్లు లేవని ఆందోళన వద్దు.. అది ప్రాధమిక జాబితా మాత్రమే.. అర్హుల జాబితా కాదుకలెక్టర్ నగరంలోని 28 వ డివిజన్ ప్రకాశ్ నగర్ లో వార్డు సభలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఖమ్మం ప్రభుత్వం చేపట్టబోయే నాలుగు సంక్షేమ పథకాల లబ్ది అర్హులందరికిఅందించనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం నగరంలోని 28 వ డివిజన్ ప్రకాశ్ నగర్ లో నిర్వహించిన ప్రజాపాలన వార్డు సభలో కలెక్టర్ పాల్గొన్నారు. డివిజన్ ప్రజలు తమ సందేహాలను కలెక్టర్ ను అడిగి నివృత్తి చేసుకున్నారు. ఇందిరమ్మ ఇళ్ళు, క్రొత్త రేషన్ కార్డులు, రేషన్ కార్డుల అప్డేట్ లపై కలెక్టర్ స్పష్టంగా వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం అర్హులందరినీ ఎంపిక చేసి పారదర్శకంగా ప్రభుత్వ పథకాల అమలు చేయడం జరుగుతుందని, ప్రాథమికంగా ప్రకటించిన జాబితాలో ఒకటి రెండు మిస్ అయినా ఎటువంటి ఆందోళన అవసరం లేదని, దరఖాస్తు అందిస్తే వాటిని విచారించి పథకాల లబ్ధి చేకూరుస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో ఎవరికైనా సొంత ఇండ్లు ఉండి ఉంటే సమాచారం అందిస్తే విచారణ చేస్తామని, ఇండ్లు ఉన్న వారి పేర్లు తొలగించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. 2023 లో వచ్చిన ప్రజాపాలన దరఖాస్తులు, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలు, మీ సేవా దరఖాస్తులను క్రోడీకరించి కొత్తగా రేషన్ కార్డులు అందించేందుకు జాబితా సిద్ధం చేశామని, ఈ జాబితాను ప్రజలు పరిశీలించి అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని, రేషన్ కార్డులకు అర్హులు ఇంకా ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజా పాలనలో వచ్చిన ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులు, ఇందిరమ్మ ఇండ్ల సర్వే సేకరణ వివరాలు, ఇప్పుడు వచ్చిన అప్లికేషన్ లను పరిశీలించి అర్హులను ఎంపిక చేస్తామని అన్నారు. వితంతువులు, దివ్యాంగులు, అత్యంత నిరుపేదలు ప్రాధాన్యతగా జాబితా సిద్ధం చేశామని ఇది ప్రామాణిక జాబితా మాత్రమే అని కలెక్టర్ అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు అర్హులైన ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందని, ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకోకపోతే దరఖాస్తులు అందించాలని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గజ్జెల లక్ష్మి వెంకన్న, డివిజన్ ప్రత్యేక అధికారి, మునిసిపల్ ఏఇ బాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# డైరీ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

మనప్రజాప్రతినిధి//ఖమ్మం జిల్లా:తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (టి యు డబ్ల్యూ జే –ఐ జే యు )డైరీ ని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ బుధవారం తన చాంబర్లో ఆవిష్కరించారు .ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల హక్కుల కోసం, సమస్యల కోసం పోరాడుతున్న యూనియన్ పనితీరును ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే రాంనారాయణ, జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు ,స్తంభాద్రి జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, ఉపాధ్యక్షులు మైసా పాపారావు ,జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ ఉపాధ్యక్షులు మామిడాల భూపాలరావు, టీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షులు మైనుద్దీన్ ,నగర కార్యదర్శి చెరుకుపల్లి శ్రీనివాస్, జనార్ధన చారి,కళ్యాణ్, సత్యనారాయణ, మేడి రమేష్, బుర్రి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

